# హైదరాబాద్‌లో ముగ్గురు మైనర్ బాలికలు అదృశ్యం

**దోమలగూడ నుంచి బయటకు వెళ్లిన ముగ్గురు బాలికలు**

**కాచిగూడ రైల్వే స్టేషన్‌లో సీసీటీవీలో కనిపించిన దృశ్యాలు**

**ప్రత్యేక బృందాలతో గాలింపు ముమ్మరం**

**సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని విజ్ఞప్తి**



**విశ్వంభర, తెలంగాణ బ్యూరో:** నగరంలోని దోమలగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో ముగ్గురు మైనర్ బాలికలు ఒకేసారి అదృశ్యం కావడం కలకలం రేపింది. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రానికి చెందిన వలస కుటుంబాలకు చెందిన స్నేహ కుమారి, లలిత కుమారి, లత అనే ముగ్గురు బాలికలు మధ్యాహ్నం 3 గంటల సమయంలో ఎవరికీ చెప్పకుండా ఇళ్ల నుంచి బయటకు వెళ్లారు. హిమాయత్‌నగర్ మెయిన్ రోడ్డు వద్ద వీరు ఆటో ఎక్కినట్లు పోలీసులు ప్రాథమికంగా గుర్తించారు. ఆ తర్వాత రూట్‌ను ట్రాక్ చేయగా, సదరు బాలికలు కాచిగూడ రైల్వే స్టేషన్ వద్ద ఆటో దిగినట్లు అక్కడి సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా పోలీసులు నిర్ధారించారు.బాలికలు ఎంతకీ ఇంటికి రాకపోవడంతో ఆందోళన చెందిన తల్లిదండ్రులు దోమలగూడ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసిన పోలీసులు, బాలికల ఆచూకీ కోసం ప్రత్యేక బృందాలను రంగంలోకి దించి గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. రైల్వే స్టేషన్ పరిసరాలలోని మరికొన్ని సీసీటీవీ విజువల్స్‌ను విశ్లేషిస్తూ దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ఈ బాలికలకు సంబంధించిన ఎలాంటి సమాచారం తెలిసినా వెంటనే పోలీసులకు పిర్యాదు చేసి సహకరించాలని అధికారులు ప్రజలను విజ్ఞప్తి చేశారు.

## మండల ఉపసర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా గడ్డమీది గురవయ్య



**విశ్వంభర, తిప్పర్తి :** తిప్పర్తి మండలం ఉప సర్పంచ్ ల ఫోరం అధ్యక్షునిగా గడ్డమీది గురువయ్య ఎన్నికయ్యారు. ఆదివారం తిప్పర్తి మండలం ఉప సర్పంచ్ ల ఫోరం మండల సమావేశం నల్లగొండ జిల్లా అధ్యక్షుడు గాదె రాజశేఖరరెడ్డి రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పోరం రాష్ట్ర కార్యదర్శి చిన్నం బాలరాజు పాల్గొని నూతన మండల కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. మండల ఫోరం అధ్యక్షులుగా గడ్డమీది గురువయ్య, ఉపాధ్యక్షులుగా దొడ్డేని పరమేష్ ,ప్రధాన కార్యదర్శిగా దొంగరి సౌజన్య, సహాయక కార్యదర్శిగా బుల్లెద్దు శరత్ బాబు, కోశాధికారి నూకల దేవగమ్మ ,కార్యవర్గ కార్య వర్గ సభ్యులు జంజీరాల వెంకన్న, కడారి శ్రీను , నర్సింగ్ జానయ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియజేశారు. అందరికీ అందుబాటులో ఉంటూ ఉప సర్పంచుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

## మెడికల్ విద్యార్థిని భానుశ్రీకి ఘన సన్మానం



**విశ్వంభర, చైతన్యపురి :** ఇటీవల విడుదలైన నీట్ పరీక్ష ఫలితాలలో అపోలో మెడికల్ అకాడమీను కోచింగ్ తీసుకున్న భానుశ్రీ నీ అపోలో మెడికల్ అకాడమీ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి ఘనంగా సన్మానించారు. భాను శ్రీ కి మంచి మార్కులు సాధించడంతో తల్లిదండ్రుల తో కలిసి డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం భాను శ్రీ మాట్లాడుతూ ఎస్సీ3 కేటగిరిలో తెలంగాణలోని ప్రభుత్వ మెడికల్ కళాశాలలో సీటు వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇంత మంచి స్కోర్ రావడానికి అపోలో మెడికల్ అకాడమీ లో శిక్షణ ద్వారానే సాధ్యమైందని తెలిపారు. ఇక్కడ శిక్షణ తీసుకున్న వారిలో దాదాపు 80 శాతం వరకు సీట్లు సాధించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ అల్వాల మధుసూదన్ , భాను శ్రీ తల్లిదండ్రులు జనార్ధన్, లక్ష్మీ వాణి పాల్గొన్నారు.

## పోచమ్మ ఆలయంలో చోరీ.. నిందితుడు అరెస్ట్.

**విశ్వంభర, సరూర్ నగర్ :** సరూర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సరస్వతి నగర్ కాలనీలో నీ పోచమ్మ దేవాలయంలో ఈ నెల 16న జరిగిన చోరీ కేసును పోలీసులు ఛేదించారు. మహబూబాబాద్ జిల్లాకు చెందిన బూర్ల అనిల్ ను అరెస్టు చేసి అతని వద్ద నుంచి చోరీకి గురైన అమ్మ వారి స్తెలు, వెండి వస్తువులు, నగదును స్వాధీనం చేసుకున్నారు. విచారణలో నిందితుడు ఆన్లైన్ బెట్టింగ్ వ్యసనానికి గురై అప్పుల పాలవడంతో డబ్బు కోసం దేవాలయాన్ని లక్ష్యంగా ఎంచుకుని అర్ధరాత్రి సమయంలో దేవాలయం తాళం పగులగొట్టి సీసీటీవీ వైర్లు కత్తిరించి అమ్మవారి బంగారు పుస్తెలు హుండీని అపహరించినట్లు తేలింది. అనంతరం హుండీ పగలగొట్టి అందులోని నగదును తీసుకున్నాడు. సాంకేతిక ఆధారాలు సీసీటీవీ ఫుటేజ్ శాస్త్రీయ ఆధారాలు విశ్వసనీయ సమాచారంతో నిందితుడిని గుర్తించి అరెస్టు చేసి అపహరించి ఆస్తిని స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని న్యాయస్థానంలో హాజరుపరచి రిమాండ్ కు తరలించారు. కేసును త్వరితగతిన ఛేదించిన క్రైమ్ ఎస్సై కె. మహేందర్, సిబ్బందిని సరూర్ నగర్ డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ సిహెచ్. శేఖర్, ఎస్ హెచ్ ఎన్. శ్రీశైలంలు అభినందించారు.



# ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాను ఎడారిగా మారనివ్వం : జేఏసీ




**విశ్వంభర, మహబూబ్ నగర్ ప్రతినిధి :** ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా వ్యవసాయ భూములకు నీరు దక్కక బీడు భూములతో ఎడారిగా మారుతుందని, సాగునీటి సమస్య పరిష్కారం కోసం ఉద్యమించి ఎడారిగా మారనివ్వబోమని ఉమ్మడి మహబూబ్‌నగర్ పెండింగ్ ప్రాజెక్టుల సాధన జెఏసి నాయకులు అన్నారు. ఆదివారం స్థానిక క్రౌన్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో 'ఉమ్మడి మహబూబ్‌నగర్ పెండింగ్ ప్రాజెక్టుల సాధన జెఏసి' ఆధ్వర్యంలో 'ఉమ్మడి జిల్లా బీడు భూముల సాగునీటి సమస్యకు పరిష్కారం ఎప్పుడు' అనే అంశంపై జెఏసి నాయకులు బెక్కెం జనార్ధన్, వీరబ్రహ్మాచారి, తిమ్మప్ప అధ్యక్షతన నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి, స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, డీసీసీ అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్, పాలమూరు అధ్యయన వేదిక కన్వీనర్ రాఘవాచారి తదితర ఉమ్మడి జిల్లా జెఏసి నాయకులు పాల్గొని మాట్లాడారు. ఎంపీ మల్లు రవి మాట్లాడుతూ, ఉమ్మడి మహబూబ్ నగర్ రైతుల ప్రయోజనాలే తమకు ముఖ్యమని, ప్రాజెక్టుల సాధనకు తనవంతు కృషి చేస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, గత పది సంవత్సరాల బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రాజెక్టుల పేరుతో రైతులను మోసం చేసిందని, ప్రాజెక్టులను పూర్తి చేయకుండానే పూర్తి చేసినట్లుగా హంగామా చేసిందన్నారు. నేటి పరిస్థితి చూస్తే మళ్ళీ నాటి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం చేసిన ఉద్యమమే గుర్తుకొస్తుందని అన్నారు. పెండింగ్ లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేసి బీడు భూములను సస్యశ్యామలం చేస్తామని ఆయన అన్నారు. మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, పాలమూరురంగారెడ్డి ప్రాజెక్టు పై కోర్టులో కేసు ఉన్నందున పూర్తి చేయలేకపోయామన్నారు. మన కళ్ల ముందే నీరు ఉన్నా మనం వాడుకునే పరిస్థితి లేదన్నారు. నల్లగొండ మహబూబ్ నగర్ కు లింక్ చేయకుండా మన వాటా నీటిని మనకు కేటాయించాలని డిమాండ్ చేశారు. డీసీసీ అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్ మాట్లాడుతూ, పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయడానికి సీఎం రేవంత్ రెడ్డి రెండు రోజుల జిల్లా పర్యటనలో ఉండి సమీక్షించారని అన్నారు. డిండి నుండి నల్లగొండకు నీళ్లు పంపడానికి సిద్ధంగాలేమని, సీఎం దృష్టికి తీసుకెళ్లి డిండి ప్రాజెక్టు పై మాట్లాడుతామన్నారు. పాలమూరు అధ్యయన వేదిక కన్వీనర్ రాఘవాచారి మాట్లాడుతూ, నీటి వాటాలో ఉమ్మడి జిల్లాకు జరుగుతున్న అన్యాయాన్ని వివరిస్తూ, మహబూబ్ నగర్ సాగునీటి ప్రయోజనాలకు గండి కొడుతూ, పాలమూరురంగారెడ్డి జిల్లాల ప్రయోజనాలను భంగపరుస్తున్న డిండి ఎత్తిపోతల పేరుతో అక్రమంగా నీరు తరలించే తప్పుడు చర్యలు చేపడుతున్నారని విమర్శించారు. లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ ఎందుకు నిర్మించడంలేదని, గట్టు ఎత్తిపోతల పథకం పనులు ఆపేశారని, వెల్టూరుగొంది మల్ల ఊసే ఎత్తడం లేదని ఆయన ఆరోపించారు. బెక్కెం జనార్ధన్ మాట్లాడుతూ, నల్లగొండ జిల్లాకు అవసరమైన నీటిని నాగార్జునసాగర్‌గొట్టిముక్కుల లిఫ్ట్ ద్వారా తరలించవచ్చన్నారు. కల్వకుర్తి, నెట్టెంపాడు ప్రాజెక్టులు పూర్తి చేసి, వాటి నికర జలాలను సాధించాలని అన్నారు. వీరబ్రహ్మాచారి మాట్లాడుతూ, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో బీడు భూములకు శాశ్వత నీటి వాటా దక్కే వరకు జెఏసి ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జెఏసి నాయకులు చెన్నకిష్టన్న, పరమేశ్వర్, కెసీ వెంకటేశ్వర్లు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## హరీష్ రావు రోజుకు 100 అబద్ధాలు ఆడుతాడు

**- ప్రభుత్వ విప్, సీహెచ్. విజయరమణారావు**




**విశ్వంభర, తెలంగాణ బ్యూరో :** హరీష్ రావు రోజుకు 100 అబద్ధాలు ఆడుతాడని, రేవంత్ రెడ్డి వల్లనే కరువు వచ్చిందని ఆయన అబద్ధాలు మాట్లాడుతున్నాడని ప్రభుత్వ విప్, విజయరమణా రావు మండిపడ్డారు. ఆదివారం మీడియాతో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక గత మూడేళ్ల నుంచి పంటలు బాగా పండాయని, రికార్డు స్థాయిలో పంటల దిగుబడులు వస్తున్నాయి, రైతుల్లో సీఎం రేవంత్ రెడ్డి పైన విషం నింపాలని హరీష్ రావు ప్రయత్నం చేస్తున్నాడని ధ్వజమెత్తారు. కేటీఆర్ ను మించి పోవాలని హరీష్ రావు ఉద్దేశపూర్వకంగా రేవంత్ రెడ్డి పైన విమర్శలు చేస్తున్నాడని, కేసీఆర్ కట్టిన కాళేశ్వరం కూలేశ్వరం అయిందని విజయరమణా రావు విమర్శించారు. నీళ్లు నిల్వ ఉంచరాదని ఎన్డీఎస్ఏ నివేదిక ఇచ్చిందని, దాన్నే తమ ప్రభుత్వం అనుసరిస్తోందన్నారు. ఎల్ నినో ప్రభావం ప్రపంచవ్యాప్తంగా ఉందని, వరికు బదులు ఆరు తడి పంటలు వేసుకోవాలని ప్రభుత్వం రైతులకు చెపుతోంది, రైతులకు నష్టం జరగొద్దని ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోందని విజయరమణా రావు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి పైన బురద జల్లే ప్రయత్నాలు హరీష్ రావు మానుకోవాలని ఆయన హితవు పలికారు. కేసీఆర్ హయాంలో పదేళ్లు కరువే రాలేదని పనికి పాలిన కబుర్లు చెపుతున్నాడని, బీఆర్ఎస్ హయాంలో 2014, 2015, 2019 సంవత్సరాల్లో వర్షాలు లేక వ్యవసాయం, తాగునీటి కి తీవ్ర సమస్యలు వచ్చాయని విజయరమణా రావు చెప్పారు. వరి వేస్తే ఉరే అన్నది, ఖమ్మంలో మిర్చి రైతులకు బేడీలు వేసింది, రైతులకు ఎరువులు ఉచితంగా ఇస్తానని కబుర్లు చెప్పి మోసం చేసింది, రైతు బంధు ఒక్కటే ఇచ్చి అన్ని రకాల సబ్సిడీలు ఎత్తివేసింది కేసీఆర్ అని ఆయన ఆరోపించారు.. చెట్లు, పుట్టలు, సినిమా థియేటర్లు, చివరకు రోడ్లకు కూడా రైతు బంధు ఇచ్చి ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేసింది, రైతులను సర్వనాశనం చేసిన చరిత్ర కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీదని విజయరమణా రావు ఆగ్రహం వ్యక్తం చేశారు.

## తెలంగాణ పెండింగ్ హామీలను అమలు చేయాలి

**- ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి**

**విశ్వంభర, తెలంగాణ బ్యూరో :** పార్లమెంట్ సమావేశాల్లో దేశానికి, ప్రజలకు సంబంధించిన కీలక అంశాలపై సమగ్ర చర్చ నిర్వహించాలని భువనగిరి లోక్‌సభ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి కోరారు. ఆదివారం న్యూఢిల్లీలోని తెలంగాణ భవన్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరిగే విధంగా డీలిమిటేషన్ బిల్లును ముందుకు తీసుకురావద్దని, దీనిపై ముందుగా పార్లమెంట్‌లో విస్తృతంగా చర్చ జరగాలని అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లుకు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. పార్లమెంట్‌లో పలు అంశాలపై చర్చకు ప్రభుత్వం ముందుకు రావాలని, అయోధ్యలో ప్రజల నుంచి వచ్చిన విరాళాల వినియోగంపై పార్లమెంట్‌లో చర్చ జరపాలన్నారు. లడఖ్‌కు సంబంధించిన డిమాండ్లపై ఉద్యమిస్తున్న సోనమ్ వాంగ్‌చుక్‌ను బలవంతంగా ఆస్పత్రికి తరలించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని, నీట్ ప్రశ్నాపత్రం లీక్ ఘటనకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని కిరణ్ కుమార్ రెడ్డి డిమాండ్ చేశారు. పశ్చిమాసియాలో నెలకొన్న యుద్ధ పరిస్థితులు, వన్ నేషన్-వన్ ఎలక్షన్ ప్రతిపాదన, పెట్రోల్‌లో ఇథనాల్ వినియోగం వంటి అంశాలపై కూడా పార్లమెంట్‌లో సమగ్ర చర్చ నిర్వహించాలని ఆయన అభిప్రాయపడ్డారు. పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజును ఈ అంశాలపై చర్చకు అవకాశం కల్పించాలని కిరణ్ కుమార్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. భారత రాజ్యాంగ విలువలను దెబ్బతీసే ప్రయత్నాలు జరిగాయని, విదేశీ పర్యటనల కంటే దేశ ప్రజల సమస్యల పరిష్కారంపై కేంద్ర ప్రభుత్వం దృష్టిసారించాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణకు సంబంధించిన పెండింగ్ హామీలను వెంటనే అమలు చేయాలని, ప్రాంతీయ అవసరాల దృష్ట్యా రీజినల్ రింగ్ రోడ్ కు కేంద్ర కేబినెట్ ఆమోదం ఇవ్వాలని కిరణ్ కుమార్ రెడ్డి సూచించారు. విభజన హామీలో భాగమైన పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. హైదరాబాద్ మెట్రో రెండో దశ విస్తరణకు తక్షణ ఆమోదం ఇవ్వాలని, మూసీ నది సుందరీకరణ, అర్బన్ ఛాలెంజ్ ఫండ్, తెలంగాణలో ఐఐఎం ఏర్పాటు వంటి విభజన హామీలను అమలు చేయాలని కోరారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం నిర్వహిస్తున్న సమావేశాలకు బీఆర్ఎస్ రాజ్యసభ సభ్యులు హాజరు కాకపోవడం విచారకరమని, పదేళ్ల పాలనలో చేయని పనులపై సమాధానం చెప్పాల్సింది పోయి, కేటీఆర్ ప్రజలను తప్పుదారి పట్టించే వ్యాఖ్యలు చేస్తున్నారని కిరణ్ కుమార్ రెడ్డి విమర్శించారు.

## "నేను సైతం 2.0" కార్యక్రమంలో భాగంగా 16 సీసీటీవీ కెమెరాల ఆవిష్కరణ



**విశ్వంభర, నాగోల్ :** మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా వినూత్నంగా చేపట్టిన "మీ సురక్ష" కార్యక్రమంలోని "నేను సైతం 2.0" కార్యక్రమం నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రమణంద కాలనీలో కాలనీ వాసులు స్వచ్ఛందంగా తమ సొంత ఖర్చుతో 16 సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేసుకున్నారు.ఈ సందర్భంగా నాగోల్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ మహమ్మద్ మక్బూల్ జానీ చేతుల మీదుగా సీసీటీవీ కెమెరాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ మక్బూల్ జానీ మాట్లాడుతూ, నేరాల నియంత్రణ, నేరాల ఛేదన, ప్రజల భద్రతకు సీసీటీవీ కెమెరాలు ఎంతో కీలకమైనవని తెలిపారు. ప్రతి కాలనీ, అపార్ట్‌మెంట్, వ్యాపార సంస్థల్లో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం ద్వారా నేరాలను నివారించడంతో పాటు నేరస్తులను త్వరగా గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవడం సులభతరం అవుతుందని వివరించారు. ప్రజల భాగస్వామ్యంతో పోలీసింగ్ మరింత సమర్థవంతంగా సాగుతుందని పేర్కొంటూ, ఈ కార్యక్రమంలో భాగస్వాములైన రమణంద కాలనీ నివాసులను అభినందించారు. ఈ కార్యక్రమంలో సెక్టర్ సబ్ ఇన్స్పెక్టర్ బి. ఉమ , రమణంద కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు ప్రసాద్, ప్రధాన కార్యదర్శి మూర్తి, కోశాధికారి హనుమంతరావు తదితర కాలనీ ప్రతినిధులు, నివాసులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టం సమర్ధ అమలుతోనే అవినీతి నిర్మూలన సాధ్యం : డాక్టర్ వర్రే వెంకటేశ్వర్లు



**విశ్వంభర, సూర్యాపేట :** ప్రభుత్వ పాలన పారదర్శకంగా సాగడానికి సమాచార హక్కు చట్టం2005 ఒక శక్తివంతమైన ఆయుధంగా పనిచేస్తుందని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ఆర్టీఏ కమిషనర్, రాష్ట్ర పోలీస్ కంప్లైంట్ అథారిటీ మెంబర్ వర్రె వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. సమాచార హక్కు వికాస సమితి వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ యరమాద కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం వర్రె వెంకటేశ్వర్లుకు పలు అంశాలపై ఒక మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సమాజంలో ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, ముఖ్యంగా సమాచార హక్కు చట్టం పౌరులకు ప్రభుత్వ జవాబుదారీతనాన్ని ప్రశ్నించే హక్కును కల్పిస్తుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సమాచార హక్కు వికాస సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి దండ వెంకట్ రెడ్డి, గౌరవ అధ్యక్షులు గుంతకండ్ల ముకుంద రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు ముస్కుల గోవిందా రెడ్డి, రావుల రాంబాబు, నియోజకవర్గ అధ్యక్షులు బంగారు శ్రీధర్, పట్టణ అధ్యక్షులు పిడమర్తి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా జగన్నాథ్ రథయాత్ర హాజరైన దేప భాస్కర్ రెడ్డి

**విశ్వంభర, సరూర్ నగర్ :** మహేశ్వరం నియోజకవర్గం రామకృష్ణాపురం డివిజన్ పరిధిలోని అష్టలక్ష్మి దేవాలయం నుండి జగన్నాథ్ రథయాత్ర అత్యంత వైభవంగా ప్రారంభమైంది. ఈ ఆధ్యాత్మిక మహోత్సవంలో ముఖ్య అతిథిగా మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, టీపీసీసీ సభ్యులు దేప భాస్కర్ రెడ్డి. ఈ సందర్భంగా భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ శ్రీ జగన్నాథ స్వామి వారి ఆశీస్సులు మహేశ్వరం నియోజకవర్గ ప్రజలపై, రాష్ట్ర ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నాను.సమాజంలో భక్తిభావం, సోదరభావం పెంపొందడానికి ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఎంతగానో తోడ్పడతాయి. నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని స్వామివారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుక మధురఉపేందర్ రెడ్డి, అష్టలక్ష్మి దేవాలయం చైర్మన్ శ్రవణ్, సెక్రటరీ సుధాకర్ గుప్తా, అయితే అంజయ్య, శ్రీధర్ కుమార్, శ్రీధర్, రమేష్, పెద్దవూర సైదులు, విప్లవ రెడ్డి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



## కొత్తపేట్‌లో కుబేరా సిల్క్స్ బ్రాంచ్‌ను ఘనంగా ప్రారంభించిన నిహారిక కొణిదెల

**విశ్వంభర, హైదరాబాద్ :** తెలంగాణలో పట్టు చీరలు, బ్రైడల్ కలెక్షన్స్, డిజైనర్ చీరలు, సంప్రదాయ వస్త్రాలకు ప్రసిద్ధి చెందిన కుబేరా సిల్క్స్ తన 5వ బ్రాంచ్‌ను కొత్తపేట్ మెయిన్ రోడ్ లో ప్రముఖ నటి నిహారిక కొణిదెల ప్రారంభించారు. నిహారిక కొణిదెల మాట్లాడుతూ కుబేర సిల్క్స్ లో కలెక్షన్స్ తనకి ఎంతో ఇష్టమని నా దగ్గర అన్ని వెరైటీలు అన్ని కలర్స్ ఎప్పుడు రెడీగా ఉంచుకుంటాను ప్రతి అకేషన్ కి చీరలనే కట్టుకోవడానికి మక్కువ చూపిస్తానని, వారు మరిన్ని బ్రాంచీలతో ముందుకు సాగాలని ఆకాంక్షిస్తున్నానని తెలిపారు. ఈ సందర్భంగా కుబేరా సిల్క్స్ వ్యవస్థాపకులు ఎం. శ్యాంసుందర్, జి. శ్రీనివాస్, డా. జి. షాలిని మాట్లాడుతూ, నాణ్యత, విశ్వసనీయత, అందుబాటు ధరలతో వినియోగదారులకు ఉత్తమమైన షాపింగ్ అనుభవాన్ని అందించాలనే లక్ష్యంతో హైదరాబాద్‌లో విస్తరణ కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు. కొత్త బ్రాంచ్‌లో పట్టు చీరలు, బ్రైడల్ కలెక్షన్స్, డిజైనర్ చీరలు, ఫ్యాన్సీ వేర్, సంప్రదాయ దుస్తులు విస్తృతంగా అందుబాటులో ఉంటాయని తెలిపారు.

## కేంద్రం తీసుకొచ్చిన రైతు చట్టాలను వెంటనే రద్దు చేయాలి. ఏఐటియుసి.




**విశ్వంభర, సరూర్ నగర్ :** ఏఐటీయూసీ సరూర్నగర్ మండల సమితి ఆధ్వర్యంలో 5వ సభ సుమంగళి ఎస్టేట్స్ కర్మన్ ఘాట్ లో నరేష్ అధ్యక్షతన జరిగిన మహా సభకు ముఖ్య అతిథిగా ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు హాజరై జెండా ఆవిష్కరించారు. మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 4 లేబర్ కోడ్లు, 3 రైతు చట్టాలు, విద్యుత్ సంస్కరణల, విద్యా చట్టం, ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలలో డిఫెన్స్ ఎంప్లాయిస్ సర్వీస్ చట్టం, ప్రభుత్వరంగ సంస్థల ఆస్తులు అమ్మటానికి" "నేషనల్ మానిటైజేషన్ పైప్ లైన్" చట్టం, పర్మినెంట్ ఉద్యోగాలు హరించే ఫిక్స్ టర్మ్ ఎంప్లాయిమెంట్ చట్టం, అప్రెంటీస్లను దోచుకోవటానికి ఒక సంవత్సరంగా ఉన్న ట్రైనింగ్ ను 7 సంవత్సరాలకు మార్చే దోపిడి చట్టం ఇలా అనేక కార్మిక వ్యతిరేక చట్టాలను పారిశ్రామిక వేత్తలకు, దోపిడీదారులకు అనుకూలంగా తీసుకొచ్చింది. బీడీ, చేనేత పరిశ్రమలపై జీఎస్టీ విధించి ఆ పరిశ్రమలు పనిచేయకుండా చేసి, లక్షలాది కార్మికులకు ఉపాధి లేకుండా చేసింది. ప్రజల నిత్యావసర వస్తువులపై, పెట్రోల్, డీజిల్, గ్యాస్ జీఎస్టీ విధించి ధరలు విపరీతంగా పెంచుతున్నది. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి వెంకటేష్ , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మారగోని ప్రవీణ్ కుమార్ గౌడ్ , సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శేఖర్ రెడ్డి, సరూర్ మండల కార్యదర్శి బాతరాజు నరసింహ, ఆటో యూనియస్ చందు యాదవ్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గ్యార క్రాంతి కుమార్, జిల్లా కౌన్సిల్ సభ్యులు మహబూబ్ మాజీ నాయకులు బోయపల్లి రాములు గౌడ్, తుపాకుల రాములు తదితరులు పాల్గొన్నారు.


# రిపోర్టర్లు కావలెను

V3 NEWS | ప్రజా "విశ్వంభర" తెలుగు దిన పత్రిక

ప్రముఖ టీవీ ఛానల్, తెలుగు దినపత్రికకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లాలు, మండలాల వారిగా రిపోర్టర్లు, కెమెరామెన్స్, వీడియో ఎడిటర్స్, న్యూస్ పేపర్ డిజైనర్స్, గ్రాఫిక్ డిజైనర్, సబ్-ఎడిటర్లు, యాంకర్స్, PCR ఆపరేటర్స్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ పని చేయుటకు అనుభవం, ఆసక్తి గలవారు కావలెను.

సంప్రదించవలసిన చిరునామా
ఫ్లాట్ నెం. 204, 2వ అంతస్తు, బాదం కాంప్లెక్స్, మెట్రో పిల్లర్ నెం. 1560 ఎదురుగా, చైతన్యపురి x రోడ్స్, దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్ - 500 060. తెలంగాణ.

సెల్: 9441222429, 8885402108

## జూన్ 3న కోహెడలో పండ్ల మార్కెట్‌కి శంకుస్థాపన



**విశ్వంభర, అబ్దుల్లాపూర్ మెట్ :** 179 ఎకరాలలో చేపట్టనున్న నూతన పండ్ల మార్కెట్ కి జూన్ 3వ తేదీన కోహెడలోని పండ్ల మార్కెట్ కు శంకుస్థాపన కార్యక్రమం ఉంటుందని గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి తెలిపారు. ముఖ్య అతిథులుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, రాష్ట్ర మంత్రులు హాజరయ్యే ఈ కార్యక్రమానికి మంగళవారం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, మల్కాజిగిరి సిపి సుమతి లు పనులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో అనంత రెడ్డి, డీసీపీ అనురాధ, ట్రాఫిక్ డీసీపీ శ్రీనివాసులు, ఇంటెలిజెన్స్ డి సి పి నరసింహ రెడ్డి, ఏసిపి కాశిరెడ్డి, ఇన్స్పెక్టర్ అశోక్ రెడ్డి, తహసిల్దార్ సుదర్శన్ రెడ్డి, మార్కెటింగ్ ఎస్ ఈ లక్ష్మణ్, డి ఈ రవీంధర్, డి డి ప్రసాద్ రావు, జె డి మల్లేశం, మార్కెట్ సెక్రటరీ ఎల్ శ్రీనివాస్, మార్కెట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### పహాడీ షరీఫ్ 64 డివిజన్‌లో

## హెల్త్ కార్డ్, ఆరోగ్యశ్రీ కార్డ్‌ల పంపిణీ



**విశ్వంభర, బడంగ్ పేట :** ప్రజలందరికీ మెరుగైన ఉచిత వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, టిపిసిసి మెంబర్ దేప భాస్కర్ రెడ్డి అన్నారు. మంగళవారం పహాడీ షరీఫ్ 64 డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ యూసుఫ్ ఖాద్రీ ఆధ్వర్యంలో హెల్త్ కార్డ్, ఆరోగ్యశ్రీ కార్డ్‌ల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా వ మాట్లాడుతూ పేద, మధ్యతరగతి ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్యం భారంగా మారకూడదనే ఉద్దేశంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఆరోగ్యశ్రీ, హెల్త్ కార్డుల ద్వారా ఉచిత వైద్య సేవలను మరింత బలోపేతం చేస్తోందని అన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అఫ్జల్, భూపాల్ రెడ్డి, ఫాజిల్ ఖాద్రీ, భాను, వసీం, రజనీకాంత్ గౌడ్, నిసార్ హసన్, ఒమర్, హబీబ్ పాల్గొన్నారు.

## నీటి సమస్యను తీర్చేందుకే సొంత నిధులతో కొత్త బోరు

### - చిలుక ఉపేందర్ రెడ్డి



**విశ్వంభర, ఎల్బీనగర్ :** మహేశ్వరం నియోజకవర్గం ఉమ్మడి ఆర్కెపురం డివిజన్ పరిధిలోని శ్రీ కృష్ణా నగర్ కాలనీలో వేసవి కాలంలో నీటి సమస్య ను తీర్చేందుకే తన సొంత నిధులతో కొత్త బోరు వేయించడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి అన్నారు. కాలనీలో నీటి సమస్య ఉందని కాలనీ అసోసియేషన్ సభ్యుల ద్వారా తెలుసుకున్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి సమస్య తీవ్రతను గుర్తించి నీటి ఎద్దడిని తీర్చేందుకు బోర్ వేయించడం జరిగిందని తెలిపారు. డివిజన్లో ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ముప్పిడి లింగస్వామి గౌడ్, శ్రీ కృష్ణా నగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు యాదగిరి, ప్రధాన కార్యదర్శి మల్లేష్, పెద్దవూర సైదులు, జెనిగే శ్రీశైలం యాదవ్, తిరుపతయ్య, యాదయ్య, శాంతమ్మ, నరసింహా, నర్సింగ్, జంగయ్య, రవి, యాదయ్య గౌడ్, దోతీ రాజు, ముత్యాలు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు మరణించిన ఉద్యోగుల కుటుంబాలకు అండగా ఆర్టీసీ




### ఉచిత ప్రమాద బీమా ద్వారా ఒక్కో కుటుంబానికి రూ.కోటి ఆర్థిక సహాయం

**విశ్వంభర, తెలంగాణ బ్యూరో :** రోడ్డు ప్రమాదంలో మరణించిన ఉద్యోగుల కుటుంబాలకు యూనియన్ బ్యాంక్ సహకారంతో టీజీఎస్ ఆర్టీసీ అండగా నిలిచింది. ప్రమాదవశాత్తు మృతిచెందిన ఇద్దరు డ్రైవర్ల కుటుంబాలకు ఆర్థిక సాయాన్ని అందించింది. పికెట్, పరిగి డిపోలకు చెందిన డ్రైవర్లు సుధాకర్, శ్రీనివాసరెడ్డి రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఈ ఆపద సమయంలో యూనియన్ బ్యాంక్ సూపర్ శాలరీ సేవింగ్ అకౌంట్ బాధిత కుటుంబా

# గుర్తింపు ప్రక్రియను వేగవంతం చేయాలి





**విశ్వంభర, ఇబ్రహీంపట్నం:** రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కాచం సత్యనారాయణ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపునకు ప్రభుత్వం కమిటీ ఏర్పాటు చేయడాన్ని స్వాగతిస్తున్నామన్నారు.

గుర్తింపు ప్రక్రియను వేగవంతం చేసి అర్హులైన ఉద్యమకారులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ నెల 30న హైదరాబాద్లోని సుందరయ్య విజ్ఞాన్ కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుల సమావేశంనిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీజేఏఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లె వినయ్ కుమార్, తెలంగాణ ఉద్యమ రాష్ట్ర నాయకులు డబ్బికారి శ్రీనివాస్, బర్ల జగదీశ్వర్ యాదవ్ తోపాటు ఇబ్రహీంపట్నం నియోజకవర్గ చైర్మన్ బండి మహేష్, స్టీరింగ్ కమిటీ సభ్యులు కో కన్వీనర్లు మడుపు వేణుగోపాలరావు, సూరమోని సత్యనారాయణ ఆముదాల యాదగిరి, పసునూరి వినోద్ గుప్తా, మంత్రి నరసింహ, హనుమండ్ల కిష్టయ్య, హనుమండ్ల సత్యనారాయణ, కొండ్రు రఘుపతి, బచ్చు శ్రీనివాస్ గుప్తా, రఘుపతి ఆరుట్ల, లాలా గారి జంగయ్య, టీజీ ఆర్టీసీ నాయకులు శ్రీనివాస్ గౌడ్, చెరుకూరి నరసింహ, జర్నలిస్టు నాయకులు, చీమల రామకృష్ణ యాదవ్, అచ్చన్న శంకర్, సర్పంచులు శ్రీశైలం, దూసరి రమేష్, ముదిగొండ అజయ్, ముదిగొండ రవి, తోపాటు

# రూ.2 కోట్ల బీమా సొమ్ము కోసం భర్త హత్య

### సుపారీ ఇచ్చి చంపించిన భార్య



**విశ్వంభర, మంచిర్యాల:** వివాహేతర సంబంధం, రూ.2 కోట్ల బీమా సొమ్ము కోసం భార్యే భర్తను సుపారీ ఇచ్చి హత్య చేయించిన ఘటన మంచిర్యాల జిల్లాలో కలకలం రేపింది. మంచిర్యాల డీసీపీ భాస్కర్ మంగళవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలు వెల్లడించారు. హాజీపూర్ మండలం గుడిపేటకు చెందిన సాయిని కుమార్ (45) తన ద్విచక్రవాహనంపై ఈ నెల 22న మంచిర్యాల వైపు వెళ్తుండగా ప్రమాదవశాత్తు కిందపడి తీవ్రంగా గాయపడ్డాడు. క్షతగాత్రుడిని స్థానికులు 108లో కరీంనగర్‌కు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతిచెందాడు. ప్రమాదంపై అనుమానం ఉండటంతో పోలీసులు విచారణ ప్రారంభించారు.

#### ఏడాదిన్నరగా ప్రణాళిక.. రోడ్డు ప్రమాదంగా చిత్రీకరణ..

సాయిని కుమార్ భార్య భారతికి గుడిపేటకు చెందిన లగిశెట్టి సురేందర్‌కు వివాహేతర సంబంధం ఉంది. తమ మధ్య ఉన్న బంధానికి భర్త అడ్డుగా ఉన్నాడని అతడిని హత్య చేయాలని ఇద్దరు భావించారు. 2025 జనవరి నుంచే భర్త పేరిట ఎల్ఐసీతో పాటు పలు బీమా సంస్థలలో ప్రీమియంలు చెల్లిస్తూ వస్తోంది. కుమార్ రోడ్డు ప్రమాదంలో చనిపోతే సుమారు రూ.2 కోట్ల వరకు వస్తుందని వారి అంచనా. కుమార్ గుడిపేటకు చెందిన రామ్ మల్లేశ్ వద్ద రూ. 60వేలు అప్పుగా తీసుకొని చెల్లించకపోవడంతో ఇంటికి వెళ్లి గొడవ చేసేవాడు. ఈ క్రమంలో మల్లేశ్‌కు కుమార్ భార్య భారతితో పరిచయం ఏర్పడింది. తన భర్తను హత్య చేస్తే రూ. 10లక్షల సుపారీ ఇస్తానని గత నెలలో రూ.2లక్షలు మల్లేశ్‌కు భారతి, సురేందర్‌లు చెల్లించారు. తాను ఒక్కడినే ఈ హత్య చేయలేనని మంచిర్యాలలోని ఎల్ఐసీ కాలనీకి చెందిన శ్రీరామ్‌తో జతకూడాడు. పథకం ప్రకారం ఈ నెల 22న ముల్కల్ల గ్రామశివారులో రామ్ మల్లేశ్, శ్రీరామ్‌లు కుమార్‌కు అతిగా మద్యం తాగించి ఇనుప సుత్తితో తలపై బలంగా కొట్టి గాయపరిచారు. అనంతరం రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించేందుకు కుమార్‌తో పాటు అతడి ద్విచక్రవాహనాన్ని రోడ్డు పక్కన పడేసి పరారయ్యారు.

#### తల్లి ఫిర్యాదుతో..

తన కుమారుడి మృతి విషయంలో రామ్ మల్లేశ్‌పై అనుమానం ఉన్నట్లు కుమార్ తల్లి లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదుతో పోలీసులు దర్యాప్తును ముమ్మరం చేశారు. భారతి వ్యవహారశైలి, సురేందర్‌తో ఆమెకు ఉన్న వివాహేతర సంబంధం పోలీసుల అనుమానాలను బలపరచాయి. మంచిర్యాల ఏసీపీ ప్రకాష్ పర్యవేక్షణలో మంచిర్యాల గ్రామీణ సీఐ రవీందర్‌లు క్షేత్రస్థాయిలో కేసు దర్యాప్తు చేసి రోడ్డు ప్రమాదాన్ని హత్యగా తేల్చారు. నిందితుల నుంచి ప్రీమియంకు సంబంధించిన పత్రాలతో పాటు రూ. 25వేల నగదు స్వాధీనం చేసుకున్నారు. నిందితులు భారతి, సురేందర్, శ్రీరామ్‌ల

## రూ.వెయ్యి కోట్ల స్కామ్.. ప్రభుత్వ భూములు ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టారు




**విశ్వంభర, హైదరాబాద్:** రూ.వెయ్యి కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని ప్రైవేటు వ్యక్తులకు ధారాదత్తం చేశారని మాజీ మంత్రి హరీశ్‌రావు ఆరోపించారు. శంషాబాద్ మండలం పెద్దషాపూర్‌లో 170 ఎకరాల భూమి ప్రభుత్వానికి చెందినదని ఆర్డీవో పేర్కొన్న నాలుగు రోజుల వ్యవధిలో అక్కడి తహసీల్దార్ పట్టా భూమిగా ఆదేశాలు ఇచ్చారని చెప్పారు. రూ.వెయ్యి కోట్ల స్కామ్ జరిగితే.. తహసీల్దార్‌ను బదిలీ చేసి చేతులు దులిపేసుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ భవన్‌లో మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, సత్యవతి రాథోడ్, నేతలు ఎల్.రమణ, ముఠా గోపాల్‌తో కలిసి హరీశ్‌రావు మీడియా సమావేశం నిర్వహించారు.

**అంత ధైర్యం తహసీల్దార్‌కు ఎక్కడిది?**

"పెద్దషాపూర్‌లో 170 ఎకరాలు ప్రభుత్వ భూమి అని ఆర్డీవో స్పష్టంగా హైకోర్టులో అఫిడవిట్ దాఖలు చేశారు. దానికి భిన్నంగా పట్టా భూమిగా పేర్కొంటూ రాత్రికి రాత్రే భూభారతిలో ప్రైవేటు భూమిగా చేర్చారు. ఆర్డీవో ఆదేశాలను ధిక్కరించి ఆర్డర్ ఇచ్చే ధైర్యం తహసీల్దార్‌కు ఎక్కడిది? ప్రైవేటు వ్యక్తులకు భూములను ధారాదత్తం చేస్తే ఆయన్ను కాపాడుతోంది ఎవరు? తహసీల్దార్‌పై గతంలో ఏసీబీ దాడులు జరిగినా చర్యలు తీసుకోలేదు. దీని వెనుక ముఖ్యమంత్రికి అత్యంత సన్నిహితుడైన వ్యక్తి ఉన్నారు. భూభారతిలో ఎంట్రీ జరగాలంటే కలెక్టర్, సీసీఎల్ఏ అనుమతి ఉండాలి. దీని వెనుక ప్రభుత్వ పెద్దలు ఎవరున్నారు? ఉన్నతాధికారుల ప్రమేయం లేకుండా శంషాబాద్‌లో రూ.కోట్ల విలువైన 170 ఎకరాల భూమిని కట్టబెట్టే చేసే ధైర్యం తహసీల్దార్‌కు ఉంటుందా? ఈ వ్యవహారంపై సిట్, సీఐడీ విచారణ జరిపించాలి. తహసీల్దార్‌ను డిస్మిస్ చేయాలి.

## ఏసీబీకి పట్టుబడిన శామీర్‌పేట తహసీల్దార్

**విశ్వంభర, శామీర్‌పేట:** భూ సమస్య పరిష్కారానికి రూ.2 లక్షల లంచం తీసుకుంటూ మేడ్చల్‌మల్కాజిగిరి జిల్లా శామీర్‌పేట తహసీల్దార్ సుచరిత ఏసీబీకి పట్టుబడ్డారు. సమస్య పరిష్కారానికి తహసీల్దార్ లంచం డిమాండ్ చేయడంతో బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. వారి సూచన మేరకు రూ.2 లక్షల లంచం అందించేందుకు సిద్ధమయ్యారు.ఆ డబ్బు తన డ్రైవర్‌కి ఇవ్వాలని ఆమె సూచించారు. దీంతో బాధితుడు రూ.2 లక్షల నగదును డ్రైవర్ చేతిలో పెట్టాడు. అనంతరం డ్రైవర్ ఆ డబ్బు తీసుకెళ్లి తహసీల్దార్‌కు

# నిర్దేశించిన సమయంలోనే హాస్పిటల్ పనులు పూర్తి చేయాలి

### పనుల్లో వేగవంతం పెంచాలి: స్పెషల్ సెక్రటరీ ప్రావిణ్య



**విశ్వంభర, ఎల్బీనగర్ :** పనుల్లో వేగవంతం పెంచి ,నిర్దేశించిన సమయంలోనే హాస్పిటల్ పనులు పూర్తి చేయాలి అని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ స్పెషల్ సెక్రటరీ ప్రావీణ్య అన్నారు. మంగళవారం కొత్తపేటలోని గడ్డిఅన్నారం పాత పండ్ల మార్కెట్ ఆవరణలో ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న టీమ్స్ ఆస్పత్రి నిర్మాణ పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా హాస్పిటల్ కు సంబంధించి కొనసాగుతున్న పనులు వివరాలు సంబంధిత అధికారులను సెక్రటరీ ప్రావీణ్య, కలెక్టర్ సి నారాయణ రెడ్డి అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో కందుకూరు ఆర్డీఓ జగదీశ్వర్ రెడ్డి, ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ వికాస్ మహతో, సరూర్నగర్ సర్కిల్ డిసి బోనగిరి శ్రీనివాస్, ఆర్ అండ్ బీ అధికారులు, పోలీస్ అధికారులు, హాస్పిటల్ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బ్యాడ్మింటన్‌లో ప్రతిభ చాటిన పాంపాటి సహస్రాశ్రిత




**విశ్వంభర, హైదరాబాద్ :** జిల్లా స్థాయి బ్యాడ్మింటన్ ఛాంపియన్షిప్ పోటీల్లో నకిరేకల్ కు చెందిన బాలిక పాంపాటి సహస్రాశ్రిత ప్రతిభ చాటింది. జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మిర్యాలగూడలో జరిగిన బ్యాడ్మింటన్ ఛాంపియన్షిప్ అండర్ 13 బాలికల సింగిల్స్ విభాగంలో సహస్రాశ్రిత ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతకాన్ని సాధించింది. అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు డా. అంజయ్య, టి. ప్రశాంత్, నవీన్ కుమార్ అభినందించారని బాలిక తండ్రి పి. విజయకుమార్ తెలిపారు.

## "మీ సురక్ష "కార్యక్రమంపై అవగాహన సదస్సు




**విశ్వంభర, నాగోల్ :** నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బండ్లగూడలో నీ ఇందు ఆరణ్య అపార్ట్‌మెంట్స్‌లో "మీ సురక్ష" కార్యక్రమంపై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎల్‌బీ నగర్ ఏసీపీ కృష్ణయ్య హాజరై అపార్ట్‌మెంట్ నివాసితుల కు పలు సూచనలు, విషయాలు వెల్లడించారు. "మీ సురక్ష" కార్యక్రమం యొక్క ప్రాముఖ్యత, నమోదు , ధృవీకరణ విధానం, అత్యవసర సేవలు, మహిళలు పిల్లల భద్రత, సైబర్ నేరాలపై అవగాహన, పోలీస్ సహాయక సేవలు హెల్ప్‌లైన్ నంబర్ల

# బక్రీద్ నేపథ్యంలో జిల్లాలో పటిష్ట భద్రతా ఏర్పాట్లు



**విశ్వంభర, కామారెడ్డి :** రాబోయే బక్రీద్ పండుగను పురస్కరించుకుని జిల్లా వ్యాప్తంగా శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు రక్షణ చర్యలపై ప్రత్యేక దృష్టి సారించిన జిల్లా ఎస్పీ ఎం. రాజేష్ చంద్ర మంగళవారం జిల్లాలోని పోలీస్ అధికారులు, సిబ్బందితో ఉన్నత స్థాయి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా అదనపు ఎస్పీ నరసింహారెడ్డి, డీఎస్పీలు, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ మధుసూదన్, సీఐలు, ఎస్ఐలు, జిల్లాలోని ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ బక్రీద్ పండుగను ప్రజలందరూ ప్రశాంత వాతావరణంలో, పరస్పర సహకారంతో, మత సామరస్యంతో జరుపుకునేలా పోలీస్ శాఖ పూర్తి సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ముఖ్యంగా జిల్లాలోని ప్రధాన ప్రార్థనా స్థలాలు, ఈద్గాలు, మసీదులు, ముఖ్య రహదారులు, మార్కెట్ ప్రాంతాలు, జన సంచారం అధికంగా ఉండే ప్రదేశాల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా, ముఖ్యంగా రద్దీ ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలు రూపొందించి, వాహన రాకపోకలను సజావుగా నిర్వహించేలా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈద్గాల వద్ద పటిష్టమైన పార్కింగ్ ఏర్పాట్లు, అవసరమైన చోట్ల ముందస్తుగా ట్రాఫిక్ మళ్లింపులు చేపట్టాలని, అంబులెన్స్, ఫైర్ సర్వీసులు వంటి అత్యవసర సేవలకు ఎలాంటి ఆటంకం కలగకుండా ప్రత్యేక అత్యవసర మార్గాలు ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. సామాజిక మాధ్యమాల ద్వారా ఎలాంటి అసత్య ప్రచారాలు, మత విద్వేషాలను రెచ్చగొట్టే పోస్టులు లేదా సమాజంలో అలజడి సృష్టించే వదంతులు వ్యాప్తి చెందకుండా సైబర్ మానిటరింగ్‌ను మరింత బలోపేతం చేయాలని తెలిపారు. సోషల్ మీడియా వేదికలపై నిరంతర నిఘా ఉంచాలని, ఎక్కడైనా అనుమానాస్పద సమాచారం లేదా ప్రచారం కనిపిస్తే ప్రజలు వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించేలా విస్తృతంగా అవగాహన కల్పించాలని అధికారులను కోరారు. సోషల్ మీడియా గ్రూప్ అడ్మిన్లు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని జిల్లా ఎస్పీ సూచించారు. మత విద్వేషాలు రెచ్చగొట్టే పోస్టులను షేర్ చేసినా లేదా అనుమతించినా గ్రూప్ అడ్మిన్ల పై కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని జిల్లాలోని సున్నిత ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా విభాగాలు ఏర్పాటు చేయాలని, సీసీ కెమెరాల నిరంతర పర్యవేక్షణతో భద్రతా చర్యలను మరింత కట్టుదిట్టం చేయాలని పేర్కొన్నారు.జిల్లా సరిహద్దుల్లో ఇప్పటికే ఏర్పాటు చేసిన తనిఖీ చెక్‌పోస్టుల వద్ద 24 గంటల పాటు సిబ్బంది నిరంతరాయంగా విధులు నిర్వహించాలని, ముఖ్యంగా పశువుల అక్రమ రవాణాను అరికట్టేందుకు మున్సిపల్, రెవెన్యూ అధికారులతో పూర్తి సమన్వయం పాటిస్తూ గట్టి నిఘా ఉంచాలని ఆదేశించారు. పండుగ విధుల్లో పాల్గొనే పోలీస్ అధికారులు, సిబ్బంది క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా, బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని


# రిపోర్టర్లు కావలెను

V3 NEWS | ప్రజా "విశ్వంభర" తెలుగు దిన పత్రిక

ప్రముఖ టీవీ ఛానల్, తెలుగు దినపత్రికకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లాలు, మండలాల వారిగా రిపోర్టర్లు, కెమెరామెన్స్, వీడియో ఎడిటర్స్, న్యూస్ పేపర్ డిజైనర్స్, గ్రాఫిక్ డిజైనర్, సబ్-ఎడిటర్లు, యాంకర్స్, PCR ఆపరేటర్స్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ పని చేయుటకు అనుభవం, ఆసక్తి గలవారు కావలెను.

సంప్రదించవలసిన చిరునామా
ఫ్లాట్ నెం. 204, 2వ అంతస్తు, బాదం కాంప్లెక్స్,
మెట్రో పిల్లర్ నెం. 1560 ఎదురుగా, చైతన్యపురి x రోడ్స్,
దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్ - 500 060. తెలంగాణ.

సెల్: 9441222429, 8885402108